క్లుప్తంగా

నవరత్న పథకాలతో పేదరిక నిర్మూలన

గుడ్లవల్లేరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్న సంక్షేమ పథకాలతో పేదరిక నిర్మూలన జరిగిందని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. మండలంలోని విన్నకోటలో జెడ్పీ నిధులు రూ.7.80 లక్షలతో నిర్మించిన మైక్రో వాటర్ ఫిల్టర్ పనులను ఆయనతో పాటు జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక చేతుల మీదుగా ప్రారంభించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలకు తనదైన శైలిలో జగనన్న సంక్షేమం అందిస్తూనే ఆయా వర్గాల అభివృద్ధికి రాజకీయ పదవులను కట్టబెడుతున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ హారిక అన్నారు. తొలుత గ్రామానికి ర్యాలీగా వస్తున్న నాయకులకు ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పలికారు. మహిళలు హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీపీ కొడాలి సురేష్, కొండలమ్మ ఆలయ చైర్మన్ శేషం గోపి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు మెరుగుమాల కాళీ, మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు పాల్గొన్నారు.

నాడు - నేడు పనులపై సమీక్ష

కైకలూరు: మండలంలో నాడు – నేడు రెండో విడతలో భాగంగా పాఠశాలల భవనాల నిర్మాణాలను మరింత వేగవంతం చేయాలని ఎంపీపీ అడవి కృష్ణ చెప్పారు. స్థానిక విద్యాశాఖ సమావేశ హాలులో నాడు – నేడు పనులపై ప్రధానోపాధ్యాయులతో గురువారం సమావేశం నిర్వహించారు.

ఆలయ అభివృద్ధికి కృషిచేయండి

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్(నందివాడ): ఆలయ పాలకవర్గం భక్తి విశ్వాసాలతో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. నందివాడ మండలం తమిరిశ గ్రామంలో గురువారం జరిగిన శ్రీ వేణుగోపాల, ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం దేవదాయ, ధర్మదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సీహెచ్ సుధాకర్ నూతన పాలకవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ పాలక మండలి అధ్యక్షుడు జాజుల శివ వెంకటేశ్వరరావు, పాలక మండలి సభ్యులు ఎం. వెంకటేశ్వరరావు, సీహెచ్ దుర్గారావు, జె.నాగలక్ష్మి, బి.అంజలి, కె.సతీసావిత్రి, ఎన్.శివనాగేంద్రం, డీవీ అప్పలాచార్యులుతో ప్రమాణ స్వీకారం చేయించారు.

➡ దర్మచెరువు సత్రం నూతన పాలకవర్గం అధ్యక్షుడు ఎస్.ఉమా శంకరరావు, పాలక మండలి సభ్యులు ఎం. శ్రీనివాసరావు, ఎ.వెంకటేశ్వరరావు, ఎస్.నాగలక్ష్మి, జి.సత్యవతి, ఎస్.ఉమ, ఎన్.కృష్ణకుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ ఈఓలు ఘంటా కోటేశ్వరరావు, కానూరి సురేష్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే వైద్యసేవలు

గుడివాడ టౌన్(నందివాడ): రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. నందివాడ మండలం తమిరిశ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత గ్రామంలోని అంబేడ్కర్ విగ్రహానికి కొడాలి నాని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 17 నూతన వైద్య కళాశాలలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి సచివాలయ పరిధిలో రూ.20.80 లక్షలతో ఆరోగ్య కేంద్రాలు నిర్మించి ప్రతి కేంద్రంలో ఇద్దరు వైద్యులను నియమించి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. ఆరోగ్యశ్రీ చికిత్స విలువ రూ.25 లక్షలకు పెంచడం పేదవారి అదృష్టంగా భావించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తప్పిట ధనలక్ష్మి, ఎంపీపీ పెయ్యల ఆదాం, ఎంపీటీసీ పిళ్లా మాణిక్యం, వైఎస్సార్‌సీపీ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, గుడివాడ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, రూరల్ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, పార్టీ నాయకులు తప్పిట సాలోమాన్, కందుల నాగరాజు, కె.శ్రీకృష్ణ, ఎం.నాగరాజు, గంటా సురేష్, తదితరులు పాల్గొన్నారు.



నూతన పాలకవర్గ సభ్యులతో ఎమ్మెల్యే కొడాలి నాని

వేసవిలో తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు

కైకలూరు: ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. ఎంపీపీ అడవి కృష్ణ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ ద్వారా శివారు గ్రామాలకు నీటిని అందిస్తున్నామన్నారు. వేసవిలో కాల్వలలో షట్టర్లకు మరమ్మతులు చేయాలన్నారు. కైకలూరులో రాళ్లకోడు డ్రెయిన్ సక్రమంగా పనిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ఎన్నడూ జరగని అభివృద్ధి వైఎస్సార్‌సీపీ పాలనలో జరిగిందన్నారు. అనంతరం మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమ పోస్టర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. శీతనపల్లి, కొల్లేటికోట పీహెచ్‌సీల డాక్టర్లు హాజరయ్యారు. అనంతరం వివిధ శాఖల అధికారులు మండల ప్రగతి నివేదికను వివరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కురెళ్ళ బేబీ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, ఎంపీడీవో ఎస్ఎస్ ఉమామహేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

3న విఘ్నేశ్వరుడి విగ్రహ ప్రతిష్ఠ

ముదినేపల్లి రూరల్: మండలంలోని దేవపూడి విజయదుర్గాదేవి ఆలయంలో శ్రీవరసిద్ధి వినాయకస్వామి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఈ నెల 3న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన సూరం బాలు, రాజకుమారి దంపతుల సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు విగ్రహప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అనంతరం ఆలయం వద్ద అఖండ అన్నసమారాధన జరుగుతుందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ ప్రజాపక్షమే

- వైభవంగా 11వ రోజు ప్రజా ఆశీర్వాద యాత్ర
- పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

కలిదిండి: వైఎస్సార్ సీపీ ఎప్పుడూ ప్రజాపక్షమే అని, సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం తపించే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా 11వ రోజు అమరావతి, సంతోషపురం గ్రామాల్లో గురువారం ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. నాయకులతో కలసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంతోషపురంలో సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకట రమణ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సేవలు అందిస్తున్న వైఎస్ జగన్‌ను అందరూ ఆశీర్వదించాలని కోరారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందించి ప్రజలను ఆదుకున్నారన్నారు. ప్రతిపక్ష నాయకులు మోసపూరిత హామీలతో మీ ముందుకు వస్తున్నారని, వారిని నమ్మవద్దని కోరారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ప్రజల క్షేమాన్ని కోరే వైఎస్ జగన్‌కు అండగా నిలబడి సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తిరుమాని రమేష్, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, సర్పంచులు ద్రోణాద్రి నాగలక్ష్మి, గండికోట ఏసుబాబు, మహాదేవ్ విజయబాబు, బత్తిన ఉమామహేశ్వరరావు, అనపర్తి వడ్డీకాసులు, మసిముక్కు వెంకటేశ్వరరావు, మోకా రామకృష్ణ, కన్వీనర్లు, గృహసారథులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

కైకలూరు: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ప్రజలు మరో పర్యాయం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కోరారు. వైఎస్సార్ గ్రీన్ విలేజ్‌లో మరో 243 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలను గురువారం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కైకలూరు చరిత్రలో ఇప్పటి వరకు 6500 గృహాలు ఉంటే ఒక్క గ్రీన్ విలేజ్‌లోనే 3000 పైబడి ఇంటి స్థలాలను వైఎస్సార్‌సీపీ పాలనలో పంపిణీ చేశామన్నారు. గేటెడ్ కమ్యూనిటీ తరహాలో గ్రీన్ విలేజ్ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురెళ్ల బేబీ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, ఏలూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీతో ప్రజల ముందుకు వెళ్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన

నత్తగుల్లపాడు గ్రామంలో రూ.21.20 లక్షలతో చేపట్టనున్న మంచినీటి పైపులైను పనులకు ఎమ్మెల్యే డీఎన్నార్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం చిన రామవరంలో రూ.10 లక్షలతో పైపులైను పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు.

ఫిష్ ఆంధ్ర మొబైల్ వ్యాన్ ప్రారంభం

కైకలూరు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఫిష్ ఆంధ్రా హబ్ ద్వారా రూ.13 లక్షల విలువ కలిగిన ఫిష్‌ఆంధ్ర మొబైల్ వ్యాన్ తాళాలను కాళ్లపాలెంకు చెందిన రైతు మధుకృష్ణకు ఎమ్మెల్యే డీఎన్నార్ అందించారు. కార్యక్రమంలో ఫిషరీస్ ఏడీ షేక్ చాన్‌బాషా, ఎఫ్‌డీవో భవిత, కాళ్లపాలెం ఎంపీటీసీ పేటేటి రామకృష్ణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం

మొవ్వ: మార్చి 1 నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియెట్ పరీక్షలకు సర్వం సిద్ధం చేసినట్లు మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరింటెండెంట్ మహేష్‌బాబు తెలిపారు. తొలి రోజు పరీక్షలకు మొదటి సంవత్సరం విద్యార్థులు 175 మంది హాజరవుతారని, పరీక్ష నిర్వహణ కోసం 9 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు. ఇంటర్‌మీడియట్ బోర్డు అధికారుల ఆదేశానుసారం కట్టుదిట్టమైన భద్రతల మధ్య, సీసీ కెమేరాల పర్యవేక్షణలో ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలియజేశారు.



మండలాభివృద్ధికి కృషి చేస్తా

గుడివాడరూరల్: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) సహకారంతో మండలాభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీపీ గద్దే పుష్పరాణి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. తొలుత మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి వారి శాఖలకు సంబంధించి పురోగతిని సమావేశంలో వివరించారు. చేపట్టిన అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వేసవి సమీపిస్తున్న తరుణంలో ముందుగానే అన్ని గ్రామాల్లో తాగునీటి చెరువులు నింపుకొనేందుకు ఇప్పటి నుంచే సంబంధిత శాఖల అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై కూడా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను గుర్తించి సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని వివరించారు. మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ మట్టా నాగమణి మాట్లాడుతూ తాగునీరు, రహదారులు, ఇంటింటి కుళాయిలు తదితర పనులు ఇప్పటికే 90 శాతం మేర పనులు పూర్తి కాగా మిగిలిన పనులు త్వరితగతిన పూర్తయ్యే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీవో కె.జ్యోతి, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, ఏఓ బి.అనంతలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, పీఆర్ ఏఈ సూరిబాబు, ఆర్ఐ నాగబాబు, ఆయా గ్రామాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గంగానమ్మ జాతర మహోత్సవం

పామర్రు: కోరిన వారికి కొంగు బంగారమైన గంగానమ్మ తల్లి జాతర మహోత్సవం గురువారం నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అమ్మవారిని ఆలయం వద్ద నుంచి అంగరంగ వైభవంగా మేళ తాళాలతో డప్పు వాయిద్యాలతో ఘనంగా ఊరేగించారు. భక్తులు అమ్మవారి ఘటం కుండకు ప్రత్యేక పూజలు చేసి చద్ది నివేదనలను సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నారు. పోతురాజు గడకు నూతన వస్త్రాలను సమర్పించి పసుపుతో ఓలలాడించుకుని పసుపు, కుంకుమలతో పూజలు చేశారు. గ్రామంలోని 7,8,9,10 వార్డులలో గ్రామోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. కార్యక్రమంలో 8వ వార్డు మెంబరు ఆరేపల్లి శ్రీహరి, ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు బొమ్మారెడ్డి వెంకట రామిరెడ్డి, సభ్యులు నంది పాటి బాలసుబ్రమణ్యేశ్వరరెడ్డి, డి.బాలవెంకటేశ్వర రెడ్డి, బి.రాజేష్‌రెడ్డి, గుజవర్తి చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.అంజిరెడ్డి, భీమవరపు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గంగానమ్మ ఘటంకుండను పోతురాజు గడలకు మొక్కుబడులు తీర్చుకుంటున్న భక్తులు

ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలి



తోట్లవల్లూరు: క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసే ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ గుర్తుండిపోతారని తోట్లవల్లూరు ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ హాలులో ఈఓపీఆర్డీ సూరపనేని నవరత్నం ఉద్యోగ విరమణ, వీడ్కోలు కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రాజామణి, రామ్మోహన్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు నవరత్నంను ఘనంగా సన్మానించారు. సర్పంచ్‌లు పెనుమత్స రాధిక, నిమ్మగడ్డ ప్రభుదాస్, వైస్ ఎంపీపీ కళ్లం శివారెడ్డి, పంచాయతీ రాజ్ జిల్లా కన్వీనర్ మోర్ల రామ చంద్రరావు, వివిధ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

పామర్రు: రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధి అడ్డాడ గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పామర్రు-దిగమర్రు జాతీయ రహదారిలో అడ్డాడ గ్రామం వద్ద రోడ్డుపై ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆగి ఉన్న ఆటోను వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. దీంతో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న పోలవరం గ్రామానికి చెందిన వృద్ధురాలు దేవరకొండ యశోదమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. మరొక ఐదుగురు గాయాల పాలయ్యారు. క్షత గాత్రులైన వారికి హుటాహుటిన 108 వాహనం ద్వారా గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పామర్రు ఎస్ఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.

అర్హులందరికీ స్థలాలు కేటాయిస్తాం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పెయ్యేరులో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లస్థలాలు పంపిణీ చేస్తామని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి చెందిన పలువురు ఎంపీపీ కార్యాలయంలో గురువారం ఎంపీపీని కలిసి గ్రామంలో అర్హులందరికీ ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఎంపీపీ గ్రామస్తులతో మాట్లాడుతూ ఇళ్లస్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే డీఎన్నార్‌ను కోరామని, అందుకు ఆయన సానుకూలంగా స్పందించి త్వరలోనే ఇళ్లపట్టాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జాస్తి చంటి గ్రామస్తుల వెంట ఉన్నారు.

నేటి నుంచి హలో కైకలూరు కార్యక్రమం

కైకలూరు: కైకలూరు పంచాయతీ పరిధిలోని అన్ని వార్డులలో 'హలో కైకలూరు' కార్యక్రమానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శుక్రవారం నుంచి శ్రీకారం చుట్టనున్నారు. ప్రతి రోజు ఉదయం 6 నుంచి 8 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఎమ్మెల్యే డీఎన్నార్ ఆయా వార్డుల ప్రజలతో మమేకమై సమస్యలను నేరుగా తెలుసుకోనున్నారు.

చిత్రం గ్రామంలో ఫార్మసీ విద్యార్థుల సేవలు

గుడ్లవల్లేరు: మండలంలోని చిత్రం గ్రామంలో జాతీయ సేవా పథకం కింద గుడ్లవల్లేరు వీవీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు గురువారం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. స్వచ్ఛ గ్రామం పేరిట గ్రామంలోని ప్రధాన వీధులను విద్యార్థులు శుభ్రపరిచారు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యను అభ్యసించటం వలన కలిగే ప్రయోజనాలను విశదీకరించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.లక్ష్మణరావు, గ్రామ సర్పంచి గళ్లా అక్కయ్య నాయుడు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




చురుగ్గా మినుము పంట నూర్పిళ్లు

పామర్రు: మండల పరిధిలో మినుము నూర్పిళ్ల పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మండలంలో 23,500 ఎకరాలలో మినుము సాగు చేపట్టారు. వాతావరణం అనుకూలంగా ఉండటంతో ఇప్పటివరకు సుమారు 8 వేల ఎకరాలలో నూర్పిళ్లు పూర్తి అయ్యాయి. మిగిలినవి కూడా త్వరితగతిన పూర్తిచేస్తున్నారు. అందరూ ఒక్కసారే పంట నూర్పిళ్ల పనులు ప్రారంభించిన కారణంగా రైతులను కూలీల సమస్య వేధిస్తోంది. కూలీలకు డిమాండ్ పెరిగి అధిక ధరలను డిమాండ్ చేస్తున్నారు. మినుము పంట ఆశాజనకంగా ఉందని, ఎకరానికి 6–8 బస్తాల వరకు దిగుబడి వచ్చే అవకాశాలున్నాయని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడంతో రైతుకు మంచి రేటు వస్తుందని సంతోషంలో ఉన్నారు.

సైన్స్ ఒలింపియాడ్‌లో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడటౌన్: నవర్స్ ఎడ్యుటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గత ఏడాది డిసెంబర్ 15వ తేదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నేషనల్ ఆస్ట్రానమీ అండ్ సైన్స్ ఒలింపియాడ్ పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు 46 మంది గోల్డ్ మెడల్ సంపాదించినట్లు డాక్టర్ కేఆర్ గౌతమ్ స్కూల్ ప్రిన్సిపాల్ పి.లక్ష్మీ ప్రసాద్ గురువారం తెలిపారు. వీరు మార్చి 4, 5, 6 తేదీలలో జరిగే రెండవ స్థాయి పోటీ పరీక్షల్లో పాల్గొంటారన్నారు. ఇంతటి ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థులను గౌతమ్ ప్రిన్సిపాల్స్ సత్యారామ్, జ్యోతి, జబ్రీనా అభినందించారు.



పురపాలక సంఘ కార్యాలయము, పెడన

ఆర్.ఓ.సి. నెం. 44/2024-ఎ1, తేది : 28-02-2024

బహిరంగ వేలం ప్రకటన

పెడన పురపాలక సంఘ పరిధిలో గల పండ్లు, పూలు, కూరగాయల మార్కెట్, మత్స్య, మాంసాదుల మార్కెట్ మరియు వారపు సంత నందు 2024-2025 సంవత్సరమునకు అనగా ది. 01-04-2024వ తేదీ నుండి ది. 31-03-2025 వరకు రోజువారీ రుసుములు వసూలు చేసుకొను హక్కు పొందుటకుగాను ది. 16-03-2024వ తేదీ ఉదయం గం॥ 11:00లకు పురపాలక సంఘ కార్యాలయం వద్ద కమీషనరు వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని లీజు షరతులకు లోబడి బహిరంగ వేలం నిర్వహించబడును.

వ. నెం	వివరము	లీజు కాలము	లీజు దరావత్తు	సాల్వెన్సీ విలువ
1	మత్స్య, మాంసాదుల మార్కెట్, వారపు సంత, పండ్లు, పూలు, కూరగాయల మార్కెట్ నందు రోజు వారీ రుసుములు వసూలు చేసుకునే హక్కునకు	ది. 01-04-2024వ తేదీ నుండి ది. 31-03-2025వ తేదీ వరకు	రూ. 2,00,000/- లు	రూ. 10,00,000/- లు

మిగిలిన వివరములకు సంబంధించిన షరతులు మరియు ఇతర వివరములకు ఆఫీసు పనివేళలలో తెలుసుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

కమీషనరు, పెడన పురపాలక సంఘం

ఇండియన్ బ్యాంక్ — గుడివాడ బ్రాంచి, గుడివాడ, కృష్ణా జిల్లా.

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

APPENDIX- IV-A" [See provision to rule 8 (6)]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూర్డ్ క్రెడిటార్స్ ఇండియన్ బ్యాంక్ వారికి శ్రీ ఎ.ఎల్. రామచంద్ర (ఋణగ్రహీత) వారు ది. 27-02-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ. 22,11,838/- (అక్షరాల ఇరవై రెండు లక్షల పదకొండు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్టులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి వారిచే నిర్మాణాత్మకంగా స్వాధీనత పరచుకోబడిన బ్యాంక్ తనఖా / ఆధీనంలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అలానే" "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతిపై తేది 03-04-2024న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు ఇందు మూలముగా నోటీసు ఇవ్వడమైనది.

స్థిరాస్తి వివరములు

ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, గుడివాడ ఎస్.ఆర్.ఓ., గుడివాడ మండలం, సిద్ధాంతం గ్రామం, ఆర్.ఎస్.నెం. 97, డోర్ నెం. 1/10 వద్ద 1322.60 చ॥గజాల విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందులో నిర్మించిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్. హద్దులు : తూర్పు : పంచాయితీ బజారు – 139 అ॥, దక్షిణం : ఎ. [illegible] గారి స్థలము – 93 అ॥, పడమర : పంచాయితీ బజారు – 100 అ॥, ఉత్తరం : పంచాయితీ బజారు – 84 అ॥.

ఇంతకుముందు తాకట్టు రుణభారాలు : లేవు	రిజర్వుధర : రూ. 61,11,000/-
ధరావత్తు : 6,11,000/-	బిడ్ పెంపుదల మొత్తం : 10,000/-
ఈ-వేలం తేది మరియు సమయం : 03-04-2024 - ఉ. 10 గం. నుండి సా. 5 గం.లకు	
ఈ ఆక్షన్ కొరకు బిడ్ సమర్పించుటకు ఆఖరి తేదీ & సమయం : ది. 02-04-2024, ఉ॥ 10 నుండి సా॥ 4.00 గం. వరకు	
ప్రాపర్టీ ఐడి నెం. : IDIB702156531	

బ్యాంక్‌కు తెలిసినంత వరకు ముందస్తు తనఖాలు : లేవు

వేలం నందు పాల్గొనువారు సంబంధిత సర్వీస్ ప్రొవైడర్ MSTC Ltd వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com) వేలం నందు పాల్గొనదలచినవారు టెక్నికల్ సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ వారి నెంబరు 033-22901004 మరియు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్లు సర్వీస్ ప్రొవైడర్ హెల్ప్‌డెస్క్ నందు అందుబాటులో కలవు. రిజిస్ట్రేషన్ స్థితి కొరకు MSTC Ltd Mail ID: ibapiop@mstcecommerce.com మరియు EMD స్థితి తెలుసు కొనుటకు ఈ క్రింది Email ID:ibapifin@mstcecommerce.com వారిని సంప్రదించగలరు.

ఆస్తి వివరాలు, ఆస్తికి సంబంధించిన ఫోటోలు మరియు వేలం నియమ నిబంధనలు కొరకు https://ibapi.in ను సంప్రదించవలసిన వారు మరియు పోర్టల్‌కు సంబంధించిన వివరముల కొరకు ఫోన్ నెంబర్లు: 18001025026, 011-41106131.

బిడ్డర్లు ఆస్తికి సంబంధించిన ఐడి నెంబరు ఉపయోగించి వెబ్‌సైట్ https://ibapi.in మరియు www.mstcecommerce.com నందు సంప్రదించగలరు.

ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాలకోసం దయచేసి 9912223804 / 9100786785 సంప్రదించండి.

తేది : 28-02-2024
ప్రదేశం : గుడివాడ

సం/- అధీకృత అధికారి
ఇండియన్ బ్యాంక్



జగనన్న విద్యా దీవెన
పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..
పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో..
ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్
తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన
పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి
ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో
ఎంత మంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు ఇచ్చేలా
వారి తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం
నేడు పామర్రు వేదికగా విద్యాదీవెన కార్యక్రమానికి విచ్చేస్తున్న
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారికి
స్వాగత సుమాంజలి...
మా నమ్మకం నువ్వే జగన్
నవరత్నాలు ఆంధ్రుల ప్రగతికి రథ చక్రాలు
రైతు భరోసా
వాలంటీర్లు గ్రామ సచివాలయం
రైతు భరోసా కేంద్రాలు
RBK
రైతు భరోసా కేంద్రం
ఫీజు రీయింబర్స్‌మెంట్
జగనన్న ఇళ్ళు
పెన్షన్ కానుక
ఉచిత పంటల బీమా
అమ్మ ఒడి
వైఎస్సార్ చేయూత
ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్
104
వైఎస్సార్ ఆసరా
సిద్ధం!
మన ఎన్నికల గుర్తు
నాడు-నేడు ఆరోగ్యం
108
జగనన్న భూ హక్కు భూ రక్ష
వైఎస్సార్ ఆరోగ్య శ్రీ
జలయజ్ఞం
సభావేదిక
బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ప్రక్కన, పామర్రు
సమయం : ఉదయం 10.00 గం.లకు
కైలే అనిల్‌కుమార్
శాసనసభ్యులు, పామర్రు